COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ
తేదీ : మార్చి 09, 2016

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: పోలవరం నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం వెంటనే పునరావాసం కల్పించాలని కోరుతూ...**

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులవుతున్న ప్రజలకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం తక్షణం పునరావాసం కల్పించాలని కోరుతున్నాము.

రాష్ట్ర ప్రభుత్వం 2018 జూన్ నాటికి పోలవరం మొదటి దశ పూర్తి చేస్తుందని బడ్జెట్ సమావేశాలను ప్రారంభిస్తూ గవర్నర్ తన ఉపన్యాసంలో చెప్పారు. అయితే నిర్వాసితులను తరలించడానికి అవసరమైన పునరావాస పనులు చేపట్టడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పోలవరం నిర్మాణంకోసం 370 నివాస ప్రాంతాలను తరలించవల్సి వుండగా ఇప్పటికి 9 ప్రాంతాలు మాత్రమే తరలించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. అక్కడ కూడా విద్యుత్, మంచినీరు, విద్యా, వైద్య సౌకర్యాలు అరకొర ఏర్పాట్లే చేశారు. మొత్తం 1,91,460 మంది ప్రజలకు 48,013 ఇళ్ళు నిర్మించాల్సి వుంటే నేటికీ 1,224 ఇళ్ళను మాత్రమే ఇళ్ళు నిర్మించారు. ఇళ్ళ నిర్మాణానికి అవసరమైన 2,640.5 ఎకరాలు భూమి అవసరం కాగా ఇప్పటివరకు 616.5 ఎకరాలు మాత్రమే సేకరించింది. బాధితులకు పునరావాసం కల్పించడానికి 9,854 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసి దశాబ్దకాలం పూర్తయినా ఇప్పటివరకు కేవలం 700 కోట్లే ఖర్చు చేశారు. ఇప్పుడుకూడా పాతవిధానం ప్రకారమే ఇస్తామంటున్నారు. 2013 చట్టం ప్రకారం బాధితులకు పునరావాసం కల్పించకుండా 2018 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయడం ఎలా సాధ్యమో రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలి. ముంపు ప్రాంతాల ప్రజలు పునరావాసం కల్పించకపోవడంతో వారంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

అందువల్ల ప్రభుత్వం 2013 చట్టం ప్రకారం బాధితులందరికీ ఆలస్యం లేకుండా పునరావాసం కల్పించాలి. వారికి పునరావాస ప్యాకేజీలో వున్న మంచినీటి సౌకర్యంతోపాటు విద్యా, వైద్య సదుపాయాలు కల్పించాలి. ఇప్పటికే నిర్మించిన కాలనీల్లో అవి ఏర్పాటు జరగలేదు. కనుక పునరావాసం కల్పించే అంశంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదు. పైన పేర్కొన్న గ్రామల్లో కనీసం ప్రజలగోడు వినేదానికి కూడా ప్రభుత్వం సిద్ధం కావడంలేదని ఫిర్యాదులున్నాయి. కనుకదానికి ఒక ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాము. ఏదైనా ఒక ప్రాజెక్టు నిర్మించాలంటే ముందుగా పునరావవాసం పూర్తిచేయాలి. కానీ ప్రాజెక్టులు పూర్తయినా పునరావాస సమస్యలు పెండింగ్‌లో వున్నదానికి పులిచింతల ఒక ఉదాహారణ. కనుక ప్రభుత్వం పునరావాస సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి పూర్తిచేయాలని కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి